




# కరపత్రం

SINCE 2014

సోమవారం ఆగస్ట్ 10, 2026 | సంపుటి : 2 | సంచిక : 299 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4


## కామన్వెల్త్ పతక విజేతలతో.. ప్రధాని మోదీ సెల్ఫీ వీడియో



కామన్వెల్త్ క్రీడల పతక విజేతలు ప్రధాని నరేంద్ర మోదీని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించిన ప్రధాని.. వారి ఆట తీరును ప్రశంసించారు. అనంతరం ఈ భేటీకి సంబంధించిన ఓ సెల్ఫీ వీడియోను ఆయన 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేశారు.కామన్వెల్త్ గేమ్స్‌లో స్వర్ణం సాధించిన బాక్సర్ సాక్షి చౌదరి.. ప్రధాని మోదీ, మిగతా క్రీడాకారులతో ఈ సెల్ఫీ వీడియో తీశారు. "కామన్వెల్త్ క్రీడల పతక విజేతలందరినీ ప్రధాని ఆహ్వానించారు. అందుకు మేం గర్వపడుతున్నాం. ఆయన్ను కలవడం చాలా సంతోషంగా ఉంది" అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ప్రధాని మాట్లాడుతూ.. "జో ఖేలేగా.. వో ఖిలేగా.. (ఎవరైతే ఆటలాడతారో.. వారు ఎదుగుతారు). ఎల్లప్పుడూ భారత్‌కు మద్దతు తెలపండి" అని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ తమ అద్భుతమైన ప్రదర్శనతో దేశానికి గర్వకారణంగా నిలిచారని, వారి విజయం ఎంతో మంది యువతకు స్ఫూర్తినిస్తుందని పేర్కొంటూ మరో పోస్ట్ పెట్టారు.ఇటీవల గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో భారత్ మొత్తం 39 పతకాలు సాధించింది. మెడల్స్ పట్టికలో నాలుగో స్థానంలో నిలిచింది. భారత్ గెలిచిన 13 స్వర్ణాల్లో బాక్సింగ్ నుంచే ఏడు ఉండటం విశేషం.




### రష్యా నుంచి ఆయిల్ కొంటే 100శాతం టారిఫ్..
## అమెరికా సెనేట్ ఆమోదం

- రష్యా చమురు కొనుగోలుపై 100% టారిఫ్‌కు బిల్లు.
- భారత్, చైనా సహా ఐదు దేశాలకు పన్నుల ముప్పు.
- రష్యా, ఇరాన్‌పై కఠిన ఆంక్షలకు ప్రతిపాదన.
- ట్రంప్‌కు టారిఫ్‌లపై విస్తృత అధికారాలపై విమర్శలు.
- ఆగస్టు 31న ప్రతినిధుల సభలో బిల్లు పరిశీలన.

**వాషింగ్టన్:**
ఉక్రెయిన్‌పై సైనిక చర్యను కొనసాగిస్తున్న రష్యా ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు అమెరికా సెనేట్ సంచలన నిర్ణయం తీసుకున్నది. రష్యా నుంచి పెట్రోలియం ఉత్పత్తులను అత్యధికంగా కొనుగోలు చేస్తున్న భారత్, చైనాతో సహా ఐదు దేశాలపై 100 శాతం టారిఫ్‌లు విధించేందుకు వీలు కల్పించే బిల్లుకు ఆమోదం తెలిపింది.

మిగతాది 2లో

### పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి కేసీఆర్..
## కుటుంబ సభ్యులకు పరామర్శ

- పెద్ది కుటుంబాన్ని పరామర్శించిన కేసీఆర్.
- చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ సీఎం.
- కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చిన కేసీఆర్.
- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు.



తెలంగాణ ఉద్యమకారుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు మాజీ సీఎం కేసీఆర్. 2026 ఆగస్టు 9వ తేదీన వరంగల్ జిల్లా నల్లబెల్లిలోని పెద్ది స్వగృహానికి చేరుకున్నారు కేసీఆర్. దివంగత పెద్ది చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
పెద్ది సుదర్శన్ రెడ్డి అకాల మరణంతో దిగ్భ్రాంతిలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలవాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీ అధినేత కేసీఆర్ స్వయంగా వెళ్లి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.
పెద్ది కుటుంబ సభ్యుల పరామర్శకు కేసీఆర్ వస్తున్నారని తెలిసి.. బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివచ్చాయి. కుటుంబ సభ్యులతో మాట్లాడిన కేసీఆర్.. నాయకులకు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ వెళ్లిపోయారు.

### 'బోనాలకు ప్రభుత్వం సరైన
## ఏర్పాట్లు చేయలేదు'

- బోనాలకు ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదన్న బండి సంజయ్.
- లాల్ దర్వాజా మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న కేంద్ర మంత్రి.
- లాల్ దర్వాజా బోనాలకు రూ.5 లక్షలే ఇచ్చారని విమర్శ.
- రాజకీయాల కంటే సనాతన ధర్మమే ముఖ్యమని వ్యాఖ్య.
- 2029లో బీజేపీ ప్రభుత్వం వస్తుందని ధీమా.



**హైదరాబాద్:**
తెలంగాణ గౌరవానికి బోనాల పండుగ చాలా ప్రత్యేకమైనదని, అటువంటి బోనాల పండుగకు ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. లాల్ దర్వాజాలో సింహవాహిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న బండి సంజయ్.. బోనాలకు ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నాకు రాజకీయాలు ముఖ్యం కాదు.. సనాతన ధర్మమే ముఖ్యం. నన్ను విమర్శించే అన్ని పార్టీలలో ఉన్న నాయకులు ఆలోచించండి. హిందువులు నిధుల కోసం ప్రభుత్వం దగ్గర బిక్షం ఎత్తుకోవాల్సిన రోజు వచ్చింది. లాల్ దర్వాజా బోనాలకు ప్రభుత్వం కేవలం ఐదు లక్షల నిధులు మాత్రమే ఇచ్చింది.తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భాగ్యలక్ష్మి ఆలయాన్ని గోల్డెన్ టెంపుల్‌గా మారుస్తాం. 2029లో వచ్చేది మా ప్రభుత్వమే' అని బండి సంజయ్ పేర్కొన్నారు.



2 లో

## 12 ఏళ్ల బాలికపై అత్యాచారం.. ఎన్‌కౌంటర్‌లో నిందితుడు హతం

12 ఏళ్ల బాలికను అత్యాచారం చేసి, హత్య చేసిన కేసులో నిందితుడు పోలీసుల ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు. ఉత్తర్‌ప్రదేశ్ లోని బులంద్‌షహర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. మృతుడు చోలా పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫతేపూర్ జడౌన్‌కు చెందిన మోనుగా పోలీసులు గుర్తించారు.

2 లో



## ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ క్రైమే ప్రధాన సవాళ్లు: డీజీపీ సీవీ ఆనంద్

**వరంగల్:**
తెలంగాణలో మావోయిజం దాదాపు పూర్తిగా కనుమరుగైందని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు.



### ఫ్లెక్సీ వివాదం..
## బీఆర్ఎస్, కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ

**శివ్వంపేట:**
బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత మాధవరెడ్డి వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారంలో ఆదివారం బోనాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల విషయంలో వివాదం రాజుకుంది. పోలీసులు ఫ్లెక్సీలు తొలగించి సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం తమపై దాడి చేశారని ఇరు వర్గాల కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పరస్పరం పోలీసులను ఫిర్యాదు చేశారు.



## 2 వేల మందితో పటిష్ఠ బందోబస్తు.. సీపీ సజ్జనార్

- లాల్‌దర్వాజా బోనాలకు 2 వేల మంది పోలీసులతో బందోబస్తు.
- ఏఐ సీసీ కెమెరాలు, డ్రోన్లతో నిఘా.
- 60--70 వేల మంది భక్తులు వస్తారని అంచనా.
- రెండు షిఫ్టుల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు.
- భక్తులకు బోనాల శుభాకాంక్షలు తెలిపిన సీపీ సజ్జనార్.

02

**హైదరాబాద్:**
లాల్ దర్వాజా సింహవాహిని బోనాల సందర్భంగా 2 వేల మంది పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ అన్నారు.ఇప్పటి వరకు 10 వేల మందికి పైగా లాల్ దర్వాజ అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. బోనాల సందర్భంగా ఏఐ టెక్నాలజీతో ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని డ్రోన్ కెమెరాలతో లైవ్ ఫీడ్ తీసుకుంటున్నామన్నారు.



### హైదరాబాద్‌లో
## బోనాల సందడి

**హైదరాబాద్:**
ఆషాఢమాసం బోనాల జాతరలో ఆదివారం ప్రధాన ఘట్టానికి అంకురార్పణ జరిగింది. లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళికి భక్తులు బోనాలు సమర్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. నగరంలోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పుదరువులతో దద్దరిలిల్లుతున్నాయి.
పాతబస్తీలోని లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి, అక్కన్న మాదన్న ఆలయం, మీరాలం మండి మహంకాళి, బేలా ముత్యాలమ్మ, ఉప్పుగూడ మహంకాళి ఆలయాలతో పాటు అన్ని దేవాలయాల్లో అమ్మవార్లకు బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. రాత్రి 8 గంటలకు శాంతి కల్యాణం జరుపనున్నారు. ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోల్కొండలో 8వ బోనం పూజ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

## తెలంగాణ కెనోయ్ స్ప్రింట్ జట్టుకు పతకాల పంట

- భోపాల్ జాతీయ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ జట్టు సత్తా.
- పలు బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించిన క్రీడాకారులు.
- 1000 మీటర్లలో రెండు స్వర్ణాలు, రెండు రజతాలు.
- 500 మీటర్లలో ఒక స్వర్ణం, ఒక రజతం.
- విజేతలకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అభినందనలు.

భోపాల్‌లో నిర్వహించిన అస్మిత్ కెనోయ్ స్ప్రింట్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటారు. ఆగస్టు 8, 9 తేదీల్లో జరిగిన ఈ పోటీల్లో పలు బంగారు, వెండి, కాంస్య పతకాలను సాధించారు.
1000 మీటర్ల విభాగంలో ఆకట్టుకునే ప్రదర్శన చేశారు. సింగిల్‌లో ఎన్. బిందు వెండి పతకం సాధించగా.. డబుల్‌లో పి. జస్విక, కె. అనూష జోడీ బంగారు పతకాన్ని కైవసం చేసుకుంది.
ఫోర్ విభాగంలో కె. బిందు, పి. జస్విక,



2లో..

ఆర్. రేఖ, కె. అనూష బృందం స్వర్ణ పతకం సాధించింది. కయాక్ సింగిల్‌లో ఎం. చందన్ కాంస్య పతకం దక్కించుకోగా.. కయాక్ ఫోర్‌లో ఎం. చందన్, శ్రావంతి, అవంతిక, సింధు బృందం వెండి పతకం సాధించింది.

## యాదాద్రి భువనగిరి జిల్లాలో రూ.54 కోట్లు విలువైన డ్రగ్స్ స్వాధీనం

**బీబీనగర్:**
యాదాద్రి భువనగిరి జిల్లాలో భారీగా డ్రగ్స్‌ను పోలీసులు పట్టుకున్నారు. బీబీనగర్ మండలం కొండమడుగు వద్ద ముఠా నుంచి రూ.54 కోట్లు విలువచేసే 27 కిలోల మెఫిడ్రిన్, 40 కిలోల అసిటోన్ లిక్విడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్ ముఠాలో ఉన్న నలుగురిని అరెస్ట్ చేయగా.. పరారీలో ఉన్న మరికొందరి కోసం పోలీసులు గాలింపు కొనసాగిస్తున్నారు. అరెస్టయిన వారిలో చేతన్ ముధుకర్, ముజామిల్ హక్, అశోక్ గవాండే, రమణమూర్తి ఉన్నారు. ఎండీ అయూబ్, ప్రదీప్ ఠాకూర్, గోపాల్ సిర్పట్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కొండమడుగులోని వేటుకూరి ల్యాబ్స్‌లో అక్రమంగా మెఫిడ్రిన్ తయారు చేసి అక్కడి నుంచి నాగపూర్ తరలిస్తున్నట్లు గుర్తించారు.



# 12 ఏళ్ల బాలికపై అత్యాచారం.. ఎన్‌కౌంటర్‌లో నిందితుడు హతం

మొదటి పేజీ తరువాయి

బురదలో కూరుకుపోయిన వాహనం.. ఆసుపత్రికి తరలిస్తున్న బాలిక మృతి అధికారుల వివరాల ప్రకారం.. స్థానిక గులాథీ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చారు. వారిని ఆపేందుకు ప్రయత్నించగా విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. పోలీసులూ ఎదురుకాల్పులు జరపడంతో మోను తీవ్రంగా గాయపడ్డాడు. ద్విచక్ర వాహనంపై ఉన్న రెండో వ్యక్తి అక్కడి నుంచి పరారయ్యాడు.

గాయాలపాలైన మోనును ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాల్పుల్లో ఎస్ఐ సందీప్ కుమార్, కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ గాయపడ్డారు. ఆగస్టు 1న జరిగిన బాలిక అత్యాచారం, హత్య కేసులో మోను ప్రధాన నిందితుడు. ఇటీవల అతడి ఆచూకీ కోసం రూ.50 వేల రివార్డు ప్రకటించారు.

# తెలంగాణ కెనోయ్ స్ప్రింట్ జట్టుకు పతకాల పంట

మొదటి పేజీ తరువాయి

**– 500 మీటర్లలోనూ మెరుపులు**

500 మీటర్ల విభాగంలోనూ తెలంగాణ క్రీడాకారులు విజయ పరంపరను కొనసాగించారు. సింగిల్‌లో కె. అనూష రజత పతకం సాధించింది. డబుల్‌లో ఎం. బిందు, పి. జస్విక జోడీ స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది.

జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ క్రీడాకారులు కనబరిచిన ఈ ప్రదర్శన రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచింది. క్రీడాకారుల కఠోర శ్రమ, పట్టుదలతో పాటు జట్టు సమష్టి కృషికి ఈ విజయాలు నిదర్శనంగా నిలిచాయి.

**– విజేతలకు అభినందనలు**

పతక విజేతలతో పాటు కోచ్ రామకృష్ణ నిషి, సహాయక సిబ్బందిని తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ అభినందించింది. రాబోయే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లోనూ ఇదే జోరును కొనసాగించి తెలంగాణకు మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించింది.

# 2 వేల మందితో పటిష్ఠ బందోబస్తు.. సీపీ సజ్జనార్

మొదటి పేజీ తరువాయి

ఈ సారి అమ్మవారిని 60 వేల నుంచి 70 వేల మంది వరకు భక్తులు దర్శించుకునే అవకాశం ఉందని దీనికోసం రెండు షిఫ్టులలో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ సంవత్సరం బోనాల సందర్భంగా ప్రజలు సహకరిస్తున్నారని హైదరాబాద్ పోలీసు తరపున ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపారు.

మరోవైపు ఆషాడమాస బోనాలలో చివరిఘట్టమైన లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళికి భక్తులు బోనాలు సమర్పిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ పట్టు వస్త్రాలు సమర్పించారు. నగరంలోని ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలు, డప్పుదరువులతో దద్దరిలిల్లుతున్నాయి.

పాతబస్తీలోని లాల్ దర్వాజ సింహవాహిని మహంకాళి, అక్కన్న మాదన్న ఆలయం, మీరాలం మండి మహంకాళి, బేలా ముత్యాలమ్మ, ఉప్పుగూడ మహంకాళి ఆలయాలతో పాటు అన్ని దేవాలయాల్లో అమ్మవార్లకు బోనాలు సమర్పించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. రాత్రి 8 గంటలకు శాంతి కల్యాణం జరుపనున్నారు.

ఆషాఢ బోనాల ఉత్సవాల్లో భాగంగా ఆదివారం గోల్కొండలో 8వ బోనం పూజ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి ఆలయంలో పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

# ఔటర్ వద్ద పిల్లర్‌ను ఢీకొన్న కారు

## ఇద్దరు టైల్స్ కార్మికుల దుర్మరణం

నగరంలో ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. శుక్రవారం అర్ధరాత్రి గచ్చిబౌలి సమీపంలోని నియోపోలీస్ బ్రిడ్జ్ పిల్లర్‌ను టవేరా కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అదే రహదారిపై వెళుతున్న వాహనదారులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని.. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతులు రాజస్థాన్‌కు చెందిన కనైయాలాల్ (25), దేరామ్ (24)గా గుర్తించామని తెలిపారు. వీరిద్దరు టైల్స్ కార్మికులుగా పని చేస్తున్నారని చెప్పారు. ఇంద్రారెడ్డి నగర్ నుంచి నానక్‌రామ్‌గూడ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అన్నారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.

# శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద

## పూర్తిస్థాయి జలమట్టానికి చేరువలో నీటిమట్టం

ఎగువన కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం ప్రాజెక్ట్‌కు వరద ప్రవాహం కొనసాగుతోంది. జూరాల నుంచి శ్రీశైలానికి 2,32,308 క్యూసెక్కుల వరద ప్రవహిస్తోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 876.20 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ 215.80 టీఎంసీలు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 169.46 టీఎంసీలకు చేరింది.

ఈ క్రమంలో అధికారులు కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో ముమ్మరంగా విద్యుదుత్పత్తి చేసి 66,460 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేశారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,133 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగా, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు 8 వేల క్యూసెక్కులు, హంద్రీనీవా ఎత్తిపోతల పథకానికి 875 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. కాగా, కృష్ణా నదిలో వరద ప్రవాహం పరవళ్లు తొక్కుతున్నా సాగర్‌కు విడుదల కావడం లేదు. ఒకవైపు కృష్ణా, భీమా నదులు పొంగిపొర్లుతూ శ్రీశైలం వైపు పరుగులు తీస్తుంటే రాష్ట్ర సర్కార్ పాలమూరు ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులకు నీటిని ఎత్తిపోయకుండా దోబూచులాడుతున్నదన్న విమర్శలు ఉన్నాయి. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి నాలుగు మోటర్లు సిద్ధంగా ఉన్నాయి. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో మరో నాలుగు మోటర్లతో కూడా నీటిని ఎత్తిపోయొచ్చు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ రెండు ప్రాజెక్టులకు నీటిని వదలకుండా కృష్ణా జలాలను వృథాగా దిగువకు వదిలిపెడుతున్నదని పాలమూరు నేతలు మండిపడుతున్నారు. ఇదిలావుంటే తుంగభద్ర జలాశయానికి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టిందని టీబీ డ్యాం బోర్డు అధికారులు తెలిపారు. శనివారం ఉదయం 8 గంటలకు 42,114 క్యూసెక్కుల ఇన్ ఎ÷-లో కొనసాగింది. ప్రస్తుతం డ్యాంలో 1,623.68 అడుగులకు గాను 72.26టీఎంసీల నీటి నిల్వ ఉందన్నారు. తాగునీటి అవసరాలు కోసం వివిధ కాల్వలకు 1,514 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగునీటి విడుదలపై ఈనెల 11 తేదీన కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

### రష్యా నుంచి ఆయిల్ కొంటే 100శాతం టారిఫ్..

# అమెరికా సెనేట్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

'లిండ్సే ఓ.గ్రాహం శాంక్షనింగ్ రష్యా అండ్ ఇరాన్ యాక్ట్ ఆఫ్ 2026'గా నామకరణం చేసిన ఈ బిల్లుకు ప్రతినిధుల సభలో 86---11 ఓట్ల భారీ మెజారిటీతో ఆమోదం లభించింది. GeographicReference

రిపబ్లికన్ సెనేటర్ లిండ్సే గ్రాహం, డెమొక్రాట్ సెనేటర్ రిచర్డ్ బ్లూమెంతల్ కలిసి ఈ ద్వైపాక్షిక బిల్లును రూపొందించారు. ఇటీవల జులై 11న లిండ్సే గ్రాహం అకస్మాత్తుగా కన్నుమూశారు. ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుడైన గ్రాహం స్మారకార్థం ఈ బిల్లుకు పేరుపెట్టి.. సభలో ఆమోదించుకున్నారు. "అమెరికాతో వ్యాపారం చేస్తారా? లేక రష్యా నుంచి చౌకగా లభించే ఇంధనాన్ని కొంటారా? అనే సరళమైన, స్పష్టమైన విషయాన్ని ఈ చట్టం సంబంధిత దేశాల ముందర ఉంచుతోంది" అని గ్రాహం సోదరి, నూతన సెనేటర్ డార్లిన్ గ్రాహం వెల్లడించారు.

### అధ్యక్షుడి అధికారాలపై విమర్శలు

ఈ బిల్లు రష్యాను శిక్షించడం కంటే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు టారిఫ్‌ల రూపంలో అపరిమితమైన అధికారాలను కట్టబెడుతోందని డెమొక్రటిక్ నాయకులు గ్రెగొరీ మీక్స్, డాన్ బెయర్ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలోనూ వర్తక యుద్ధాల పేరుతో ట్రంప్ పన్నులను ఆయుధంగా వాడుకున్నారని, దీనివల్ల అమెరికా ప్రజలపైనే భారం పడుతుందని వారు అభిప్రాయపడ్డారు. కాగా, ఈ బిల్లు తదుపరి ఆమోదం కోసం ఆగస్టు 31న సమావేశమయ్యే అమెరికా 'హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్' ముందుకు వెళ్లనుంది. అక్కడ కూడా ఆమోదం పొందితే భారత్‌పై ఈ టారిఫ్‌ల ప్రభావం పడే అవకాశం ఉంది.

# ఆర్జీకర్ ఘటన.. మరోసారి దర్యాప్తునకు సీఎం ఆదేశం



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ హత్యాచార కేసులో పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఘటనపై మరోసారి దర్యాప్తునకు ఆదేశించినట్లు బెంగాల్ సీఎం సువేందు అధికారి ప్రకటించారు. మృతురాలి తల్లి, ప్రస్తుత భాజపా ఎమ్మెల్యే రత్న దేబ్‌నాథ్ విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు విషయంలో పోలీసులు తమ విధి నిర్వహణలో విఫలమయ్యారని ఆయన ఆరోపించారు."ఈ కేసులో కొత్తగా దర్యాప్తు జరపాలని కోరుతూ రత్న దేబ్‌నాథ్ నాకు లేఖ రాశారు. ఈ క్రమంలోనే సీఎస్‌తోపాటు నిపుణుల బృందంతో విస్తృత చర్చల అనంతరం.. మరోసారి దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశాను" అని సీఎం సువేందు పేర్కొన్నారు. అదేవిధంగా బాధితురాలి అంత్యక్రియల నిర్వహణలో జరిగిన లోపాలపై కూడా ప్రత్యేక దర్యాప్తునకు ముఖ్యమంత్రి ఆదేశించారు. దీనికి బాధ్యులైన వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు, ఈ ఘటనకు నేటితో రెండేళ్లు పూర్తి కాగా.. బాధితురాలికి నివాళిగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు.

2024 ఆగస్టులో కోల్‌కతాలోని ఆర్జీకర్ వైద్యకళాశాల- ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన తీవ్ర నిరసనలకు దారితీసింది. కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును పోలీసుల నుంచి సీబీఐ స్వీకరించింది. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పేరును మాత్రమే ఛార్జ్‌షీట్‌లో చేర్చింది. కోల్‌కతాలోని సియాల్దా కోర్టు సంజయ్ రాయ్‌ను దోషిగా నిర్ధరించి.. జీవిత ఖైదు విధించింది. ఈ ఘటన అరుదైన కేసు పరిధిలోకి రాదని, మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని తెలిపింది.

# నా అల్లుడు 25 పెళ్లిళ్లు చేసుకున్న మోసగాడు - ఓ ఎమ్మెల్యే ఆరోపణ



తన కుమార్తె వివాహ బంధానికి సంబంధించి ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఓ భాజపా ఎమ్మెల్యే తీవ్ర ఆరోపణలు చేశారు. అనేక మంది మహిళలను మోసం చేసిన వ్యక్తితో తన కుమార్తెకు వివాహం జరిగిందని అన్నారు. నకిలీ గుర్తింపు కార్డులతో అనేక పెళ్లిళ్లు చేసుకొని డబ్బులు దండుకున్నట్లు తెలిసిందని ఆరోపిస్తూ సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో విడుదల చేశారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.

యూపీలోని సేవతా నియోజకవర్గ ఎమ్మెల్యే జ్ఞాన్ తివారీ (MLA Gyan Tiwari) కుమార్తె ప్రజ్ఞాకు సీతాపుర్ జిల్లాకు చెందిన అనూజ్ త్రివేది కుమారుడు ప్రఖార్ త్రివేదితో 2024లో వివాహం జరిగింది. ముంబయిలో పేరొందిన రియల్ ఎస్టేట్ వ్యాపారిగా అనూజ్ పరిచయం చేసుకోవడం, ఆ కుటుంబానికి స్థానికంగా మంచి పేరుందని తెలియడంతో జ్ఞాన్ తివారీ ఈ సంబంధానికి అప్పట్లో ఓకే చెప్పారు.

కానీ, ఇటీవల అల్లుడి కార్యకలాపాలు, మోసాలకు సంబంధించిన కేసులు వెలుగులోకి రావడంతో అతడి చరిత్రపై ఎమ్మెల్యే ఆరా తీశారు. తప్పుడు ఐడీ కార్డులతో మహారాష్ట్ర సహా పలు రాష్ట్రాల్లో అనేక మంది మహిళలను ప్రలోభపెట్టి కోట్లాది రూపాయలు కాజేసినట్లు తెలుసుకున్నారు. అంతేకాదు.. ఇప్పటికే తన అల్లుడు దాదాపు 25 పెళ్లిళ్లు చేసుకున్నాడని తెలియడంతో కంగుతిన్నారు. ఈ విషయాలు తెలిసిన వెంటనే నిందితుడి కుటుంబంతో సంబంధాలు తెంచుకొని తన కుమార్తెను తమ ఇంటికి తీసుకువచ్చామని వెల్లడించారు.

ప్రఖార్ నేర చరిత్ర, కేసుల వివరాలను దాచిపెట్టి వివాహం జరిపించారని, దీంతో తన కుటుంబం తీవ్ర మానసిక క్షోభ అనుభవిస్తోందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ఓ ప్రజాప్రతినిధిగా తన పరువుకూ నష్టం కలిగిందన్నారు. ఈ వ్యవహారంపై ఎమ్మెల్యే ఇచ్చిన ఫిర్యాదుతో చీటింగ్ కేసు నమోదు చేసిన యూపీ పోలీసులు..తండ్రీకొడుకులను అరెస్టు చేసి విచారిస్తున్నారు. ఇదిలాఉంటే, ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో మహారాష్ట్రలోనూ వారిపై కేసు నమోదైనట్లు తెలిసింది.

# మరింత విషమంగా మెడికో ప్రియాంక ఆరోగ్యం

## వెంటిలేటర్‌పై కొనసాగుతున్న చికిత్స

రాజమండ్రి మెడికో విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. ప్రస్తుతం వెంటిలేటర్‌పై వైద్యులు ఆమెకు చికిత్స అందజేస్తున్నారు. ఇటీవల రాజమండ్రిలోని ప్రసాద్ ఆదిత్యామాల్‌లో స్కూటీపై వెళ్తున్న మెడికోలు డాక్టర్ ప్రియాంక, దుర్గవెంకటసాయిలను మద్యం సేవించిన కొందరు యువకులు కారుతో బలంగా ఢీకొట్టారు. ఈ నేపథ్యంలో ప్రియాంక తలపై నుంచి కారు వెళ్లడంతో బ్రెయిన్ డెడ్‌కు గురైంది. దీంతో విద్యార్థినిని హుటాహుటిన రాజమండ్రి నుంచి హైదరాబాద్‌కు తరలించగా.. కిమ్స్ ఆస్పత్రిలో వెంటిలేటర్‌పై చికిత్స కొనసాగుతోంది. గడిచిన ఆరో రోజులుగా ప్రియాంక మృత్యువుతో పోరాడుతోంది. మెడికో ప్రియాంక చికిత్సలో చివరి ప్రయత్నంగా నేడు ఆప్నియా పరీక్ష చేయనున్నారు. కోమాలో ఉన్న ప్రియాంక మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిందా.. లేదా అని నిర్ధారించడానికి డాక్టర్లు కీలకమైన పరీక్ష చేయనున్నారు. ప్రియాంక బ్రెయిన్ డెడ్ అయిందా.. లేదా అనేది అప్నియా పరీక్షతో తెలుసుకోనున్నారు. ఆప్నియా పరీక్ష అనంతరం చివరి రిజల్ట్‌ను విద్యార్థిని తల్లిదండ్రులకు తెలియజేయనున్నారు. అంతేకాకుండా, ప్రియాంక ఆర్గాన్ డొనేషన్ చేసే విషయంపై తల్లిదండ్రులకు ఇప్పటికే పలు మార్లు కిమ్స్ వైద్యులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మెడికో చనిపోయిందని నిర్ధారిస్తే ఆర్గాన్స్ డొనేట్ చేసి ఇతరుల ప్రాణాలు కాపాడాలనే ఆలోచనలో ప్రియాంక కుటుంబం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఫీజు కోసం వేధింపులు..విద్యార్థి ఆత్మహత్య

స్థానిక శ్రీచైతన్య జూనియర్ కళాశాల సిబ్బంది వ్యాఖ్యలతో తీవ్ర మనస్తాపానికి గురైన ఓ ఇంటర్ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాకినాడ జగన్నాథపురంలోని జె.రామారావుపేట సమ్మెటవారి వీధికి చెందిన పైలా రాంబాబు, జ్యోతి దంపతుల రెండో కుమారుడు పైలా అరవింద్ (15) స్థానికంగా ఉన్న శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్నాడు.

శుక్రవారం అరవింద్, అతడి తండ్రి మొదటి టర్మ్ ఫీజు కట్టేందుకు కళాశాలకు వెళ్లినప్పుడు.. చాలామంది సెకండ్ టర్మ్ కూడా కట్టేశారని, మీరు ఇంకా మొదటి టర్మ్ ఫీజే కట్టలేదని సిబ్బంది అనడంతో వారు తీవ్ర మనస్తాపానికి గురయ్యారు. శుక్రవారం రాత్రి ఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో అరవింద్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

# వివేకా హత్యకేసు విచారణలో అవకతవకలు

## మరోమారు వైఎస్ సునీత ఆరోపణలు

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి కుమార్తె వైఎస్ సునీతా రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వివేకా హత్య కేసు విచారణలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. శనివారం వైఎస్ వివేకా 75వ జయంతి సందర్భంగా పులివెందుల్లోని వివేకా సమాధి వద్ద కుమార్తె వైఎస్ సునీత కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. అనంతరం సునీత మీడియాతో మాట్లాడుతూ.. 'నా తండ్రి వివేక హత్య కేసు విషయంలో గత ఆరునెలల కాలంగా జడ్జిమెంట్లు కూడా సరిగా లేవని నా అభిప్రాయం. విచారణలో అవకతవకలు ఉండడం వల్లే ఇన్నిసార్లు కోర్టుమెట్లు ఎక్కాల్సి వచ్చింది' అని చెప్పుకొచ్చారు. ఏదో ఒకరోజు న్యాయం జరుగుతుందనే నమ్మకంతో పోరాటం కొనసాగిస్తూనే ఉంటానని సునీత అన్నారు. వివేక హత్య జరిగిందని అందరికంటే ముందు వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే తెలుసు అని సునీత పేర్కొన్నారు.

# మహిళా బిల్లుపై మాటల యుద్ధం

## కేంద్రమంత్రి కిరణ్ రిజిజుకు రాహుల్ కౌంటర్

మహిళా రిజర్వేషన్ అంశంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. 'ఎక్స్' సోషల్ మీడియా వేదికగా పరస్పరం స్పందించారు. మహిళా శక్తిపై రాహుల్ వ్యాఖ్యలను స్వాగతించిన రిజిజు.. మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతివ్వాలని కోరారు. దీనికి ఘాటుగా బదులిచ్చిన రాహుల్.. మహిళలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరిచేందుకు అవకాశం ఇవ్వాలని పేర్కొన్నారు. వీడియోపై రిజిజు స్పందిస్తూ.. 'కాంగ్రెస్ పార్టీలో ఇది సానుకూల సందేశంగా కనిపిస్తోంది. రాహుల్ వైఖరిలో మహిళల విషయంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది' అని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఇదే సమయంలో మహిళా రిజర్వేషన్ అంశాన్ని ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఎలాంటి షరతులు లేకుండా మద్దతివ్వాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. రిజిజు వ్యాఖ్యలకు రాహుల్ గాంధీ వెంటనే స్పందించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును 2023లోనే పార్లమెంటు ఏకగ్రీవంగా ఆమోదించిందని గుర్తుచేశారు. 'పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా మీకంటే ఈ విషయం బాగా ఎవరికి తెలుస్తుంది? మహిళా రిజర్వేషన్ చట్టం-2023 కాంగ్రెస్ పూర్తి మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదమైంది. అయినా మూడేళ్లు గడిచినా ఎందుకు అమలు చేయలేదు? ఇప్పుడు దాన్ని డీలిమిటేషన్‌తో అనవసరంగా ఎందుకు ముడిపెడుతున్నారు?' అని ప్రశ్నించారు. మహిళలకు రిజర్వేషన్ కల్పించే 2023 చట్టాన్ని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాహుల్ విడుదల చేసిన ఈ వీడియోలో మహిళల సామర్థ్యంపై విస్తృతంగా ప్రసంగించారు. దేశంలోని మహిళల శక్తి ఇంకా పూర్తిస్థాయిలో బయటకు రాలేదన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తం చేయాలని, తమకు నచ్చిన రంగాల్లో ముందుకు సాగేందుకు అవకాశం ఉండాలని పేర్కొన్నారు. మహిళలు.. వ్యాపారం, రాజకీయాల్లో రాణించడమే కాకుండా.. ఇళ్లలోనూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా చెప్పగలగాలని, సమాజంలో ఎలాంటి భయం లేకుండా తిరగగలగాలని చెప్పారు. పితృస్వామ్య భావజాలం, మహిళలపై ఉండే కఠిన నియంత్రణ నుంచి కొంత విముక్తి అవసరమని రాహుల్ అభిప్రాయపడ్డారు. మహిళా శక్తి, మహిళా రిజర్వేషన్ అంశాలపై రాహుల్ చేసిన వరుస వ్యాఖ్యల నేపథ్యంలో.. కేంద్రంతో కాంగ్రెస్ మధ్య రాజకీయ వాగ్వాదం మరోసారి తెరపైకి వచ్చింది.

# మమతా బెనర్జీ కారుపై దాడి!



పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి చేదు అనుభవం ఎదురైంది. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని ఓ టీఎంసీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న ఆమె వాహనాన్ని నిరసనకారులు చుట్టుముట్టారు. ఆమెకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కారుపై బురద చల్లడంతోపాటు చెప్పులు, రాళ్లు విసిరినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను మమతా బెనర్జీ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రం గూండాల చేతుల్లోకి వెళ్లిపోయిందని మండిపడ్డారు.

బిర్జూ అనే టీఎంసీ కార్యకర్తను ఇటీవల పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు కస్టడీలో ఉన్న సమయంలోనే మృతి చెందాడు. తన భర్తను లాకప్‌లో కొట్టడం వల్లే ప్రాణాలు కోల్పోయాడని ఆయన భార్య ఆరోపించారు. ఈ క్రమంలోనే బిర్జూ కుటుంబాన్ని పరామర్శించేందుకు మమత బయల్దేరారు. ఆమె వెంట ఎంపీలు కల్యాణ్ బెనర్జీ, డోలా సేన్ ఉన్నారు. మార్గమధ్యంలో నిరసనకారులు ఆమె వాహనాన్ని లక్ష్యంగా చేసుకున్నారు. ఈ వ్యవహారం అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి దారితీసింది.

"నా కారుపై చెప్పులు, బురద విసిరారు. రాళ్లు, ఇటుకలతో దాడి చేశారు. నా తల పగిలిపోయి ఉండేది. ఇది ముమ్మాటికీ కుట్రే. నేను వస్తున్నానని పోలీసులకు ముందే చెప్పాను. అయినప్పటికీ ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోలేదు. నన్ను లక్ష్యంగా చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గూండాలను వాడుకుంటోంది" అని మమత ఆరోపించారు. అయితే, ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకే మమత అక్కడికి వెళ్లారని భాజపా ఆరోపించింది. ఆమె రాకపై స్థానికులు నిరసన తెలిపారని పేర్కొంది.

# సమస్యల వలయంలో 17వ వార్డు..కానరాని కౌన్సిలర్

▪ ఆందోళనలో ప్రజలు





కౌన్సిలర్ నేనావత్ మేఘన రాణీ

కరపత్రం ప్రతినిది అందోలు ఆగస్టు 09
సంగారెడ్డి జిల్లా అందోలు నియోజకవర్గ కేంద్రమైన జోగిపేట పట్టణంలోని 17వ వార్డులో అనేక సమస్యలు తిష్ట వేసాయి. సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన వార్డ్ కౌన్సిలర్ నేనావత్ మేఘారాణి-సైలాని మాత్రం వార్డు వైపు కన్నెత్తి చూడడం లేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో వార్డు అభివృద్ధికి కృషి చేస్తా.. ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడతానని హామీలు ఇచ్చిన మేఘారాణి తీరా విజయం సాధించిన తరువాత ఓటర్లకు మిఠాయిలు పంపిణీ చేసి ఆ తర్వాత కనిపించకుండా పోయింది. ప్రస్తుతం వార్డులోని పలు వీధులలో వీధి దీపాలు లేక ప్రజలు రాత్రి వేళలో బయటకు రావాలంటే జంకుతున్నారు. ఒకపక్క కుక్కల భయం మరోపక్క దొంగల భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ చీకట్లో వెళ్లాల్సిన పరిస్థితి ఇక్కడ నెలకొంది. ఇటీవల సిసి రోడ్లు వేయడంతో నాటి పురాతన ఇండ్లు రోడ్డు కంటే కిందికి కావడంతో వర్షపు నీరు ఇండ్లలోకి వస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పలుమార్లు మున్సిపల్ అధికారులకు తెలిపినప్పటికీ ఈ సమస్యను పట్టించుకోలేకపోయారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ఆయా వీధులు వర్షపు నీటితో దర్శనమిస్తున్నాయి. ఆ నీటిలో నుంచే వెళ్లే పరిస్థితి ఆయా వీధుల ప్రజలకు దాపురించింది. అంతే కాకుండా ఎక్కడ పడితే అక్కడ వర్షపు నీరు నిలుస్తున్నడంతో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలున్నాయని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గతంలో ఈ వార్డుకు కౌన్సిలర్ గా



వెలుగని వీధిలైట్లు

ఉన్న ఎ. సత్యనారాయణ (చిట్టిబాబు) వార్డు అభివృద్ధితో పాటు వార్డులో ఏ చిన్న సమస్య ఉన్న పరిష్కరించేందుకు ఎంతో కృషి చేశారని గుర్తు చేస్తున్నారు. ప్రస్తుత కౌన్సిలర్ దృష్టికి వార్డు సమస్యలను తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని వార్డు ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ తిరుపతితో పాటు చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబులు పట్టించుకోని వార్డు సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# పత్రికా శైలిలో, చక్కటి హెడ్‌లైన్‌తో వార్తను ఇలా రూపొందించాను:

▪ ఘన్మకుల గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక
▪ అధ్యక్షుడిగా మిర్యాల సమ్మిరెడ్డి.. ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల ప్రకాష్.. ప్రధాన కార్యదర్శిగా మేకల రవీందర్‌రెడ్డి



కరపత్రం ప్రతినిది వీణవంక ఆగస్టు 9
వీణవంక: మండలంలోని ఘన్మకుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించి నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ పార్టీ కమిటీ ఎన్నిక ప్రక్రియను బత్తుల వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించారు. మెజార్టీ కార్యకర్తల అభిప్రాయం మేరకు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా మిర్యాల సమ్మిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆరుట్ల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా మేకల రవీందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగతా కార్యవర్గాన్ని త్వరలోనే భర్తీ చేస్తామని మండల కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ నాయకులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, పంజాల సతీష్, కొమ్మిడి రాకేష్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పానుగంటి మధుకర్, జున్నుతుల మధుకర్‌రెడ్డి, డైరెక్టర్ ఎండీ రషీద్, శ్రీపతిరెడ్డి, కట్కూరి ఉపేందర్‌రెడ్డి, గాజుల శ్రీనివాస్, సంపత్‌రెడ్డి, మల్లారెడ్డి, ఎండీ నసీరొద్దీన్, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.కావాలంటే దీనికి మరింత రాజకీయ పంచ్‌తో 5 ప్రత్యామ్నాయ హెడ్‌లైన్లు కూడా తయారు చేస్తాను.

# ఘనంగా ప్రారంభమైన మహంకాళి బోనాల జాతర

▪ నాలుగు రోజుల పాటు వైభవంగా ఉత్సవాలు..
▪ ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ
▪ ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్




కరపత్రం ప్రతినిది వేములవాడ
వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి వద్ద గల శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతర మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న జాతరలో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, బోనాల సమర్పణ, భజనలు తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

▪ శాకంబరీ అవతారంలో అమ్మవారి దర్శనం

జాతరలో భాగంగా మంగళవారం శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు శాకంబరీ అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. అమ్మవారి ప్రత్యేక అలంకరణను దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్నారు.

▪ ముగింపు రోజు ప్రత్యేక హోమం.. అన్నదానం

జాతర చివరి రోజున అమ్మవారికి పుష్పాభిషేకంతో పాటు అరుదైన ప్రత్యేక హోమం నిర్వహించనున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

▪ భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మహంకాళి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు.

# అంధకారంలో పోచమ్మ దేవాలయం



-అంధకారంలో పోచమ్మ దేవాలయం



-అంధకారంలో బోనాలు



-చీకట్లో బోనాలు తీస్తున్న మహిళలు

-పట్టించుకునే నాధులే కరువు

కరపత్రం ప్రతినిది అందోలు ఆగస్టు 09
దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామని, ఆషాడమాసంలో ఆడబిడ్డలకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ప్రతిష్టాత్మకంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం అంటుంది. కానీ సంగారెడ్డి జిల్లా జోగిపేట పట్టణ ప్రజలు గ్రామ దేవతగా కొలిచే పోచమ్మ దేవాలయం మాత్రం అభివృద్ధికి నోచుకోలేక అంధకారంలో మగ్గుతుంది. ఈ ప్రాంతంలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకున్న పోచమ్మ దేవాలయం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాతినిత్యం వహిస్తున్న అందోలు నియోజకవర్గ కేంద్రంలో ఉండడం విశేషం. తెలుగువారు ఏ పండగలు వచ్చినా..ఏ ఇంట్లో శుభకార్యాలు జరిగిన గ్రామ దేవతగా ముందుగా పోచమ్మ తల్లిని కొలుస్తారు. అలాగే జోగిపేట పట్టణంలో ఏ వీధిలో పెళ్లిళ్లు జరిగిన పోచమ్మ దేవాలయంలో కొలువైన పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించే ఆచారం కూడా నాటి నుండి ఇక్కడ కొనసాగుతుంది. ఇక ఆషాడమాసం వచ్చిందంటే చాలు పట్టణ పురవీధుల నుండి అమ్మవారికి పెద్ద ఎత్తున ఆడబిడ్డలు, మహిళలు బోనాలు సమర్పించే సాంప్రదాయం సైతం ఈ దేవాలయానికే దక్కుతుందని చెప్పవచ్చు. ఇంతటి పేరున్న ఈ దేవాలయంలో నేడు వెలిగి వెలగని బల్బులు, దేవాలయ వెనుక భాగంలో కూడా వీధిలైట్లు వెలగకపోవడంతో భక్తులతో పాటు, బస్తి వాసులు సైతం చీకట్లో నడిచే పరిస్థితి దాపురించింది. ఈ దేవాలయం మున్సిపల్ పరిధిలోని 17,18వ వార్డులకు మధ్యలో ఉంటుంది. వీధిలైట్ల కోసం రెండు వార్డుల కౌన్సిలర్లకు, మున్సిపల్ అధికారులకు తెలిపినప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న బోనాల జాతరను దృష్టిలో పెట్టుకొని మున్సిపల్ అధికారులతో పాటు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సహా కౌన్సిలర్లు దేవాలయం చుట్టూ లైట్లతో పాటు దేవాలయ పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# కొత్తపల్లి మండల ఆర్ ఏం పి, పి ఎం పి నూతన కార్యవర్గం ఎన్నిక



కరపత్రం ప్రతినిది కరీంనగర్
కొత్తపల్లి మండల ఆర్ ఎం పి, పి ఎం పి మండల నూతన కార్యవర్గంను మండల గౌరవ అధ్యక్షులు , యూనియన్ ఫౌండర్ కొమ్ము గణేష్ ఆధ్వర్యంలో మల్కాపూర్ లోని ఆర్ ఎం పి, పి ఎం పి కార్యాలయంలో నిర్వహించారు.సభ్యుల ఎకాభిప్రాయంతో అధ్యక్షులుగా సంపతి స్వామి, ప్రధాన కార్యదర్శిగా కంచర్ల వెంకట రమణాచారి, ట్రెజరర్ గా పర్లపల్లి రాజమౌళి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులను వచ్చేనెలలో ఎన్నుకొని ప్రమాణం స్వీకారం కార్యక్రమం ఉంటుందని యూనియన్ ఫౌండర్ కొమ్ము గణేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సింహాచలం మారుతీ, కాంరెడ్డి శ్రీనివాస రెడ్డి,ఎనగందుల సురేష్,వడ్లకొండ నరేష్ గౌడ్, మంగు రామచంద్రు, ఆర్ ఎం పి, పి ఎం పి కొత్తపల్లి మండల సభ్యులు పాల్గొన్నారు.

# మాచర్ల 22వ వార్డులో టిడిపి ఇంటింటి ప్రచారం




కరపత్రం ప్రతినిది మాచర్ల, ఆగస్టు 09 :
రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందం రెడ్డి ఆదేశాల మేరకు 91 బూత్ లో ఇంటింటి టిడిపి ప్రచార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. 22వ వార్డు అధ్యక్షులు బత్తుల దుర్గారావు ఆధ్వర్యంలో టిడిపి సంక్షేమ కార్యక్రమాల కరపత్రాలను వార్డులోని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివిధ పథకాల గురించి వివరించారు. వార్డులోని ప్రజలకు అందుతున్న ప్రతి గడపకు పథకాల గురించి తల్లికి వందనం, గ్యాస్, స్త్రీ శక్తి గురించి వివరించారు. గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో, మాచర్లనియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమం, పథకాలు గురించి వార్డులోని ప్రజలకు వివరించారు. ప్రజలకు మెరుగైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల టిడిపి అధ్యక్షులు కొమెరా దుర్గారావు, దేరంగుల చెన్నకేశవులు, కొమెరా శీను, దేరంగుల పెద్ద దాసరయ్య, కొమెరా సాంబ, బత్తుల మల్లికార్జున, వేముల బాలస్వామి, చల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రార్థించే పెదవుల కన్నా- సాయం చేసే చేతులు మిన్నా

▪ లయోలా ప్రేమ నిలయం చిన్నారులకు భోజనం వసతి
▪ పిడుగురాళ్ల పాత్రికేయుడు వడ్లమూడి శ్రీనివాసరావు వెల్లడి



కరపత్రం ప్రతినిది మాచవరం, ఆగస్టు 09 :
పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణానికి చెందిన వడ్లమూడి తులసీ సుధా భర్త కె సతీష్ కుమార్ వివాహ మహోత్సవం సందర్భంగా తులసీ సుధా తల్లిదండ్రులు ఆశ్రయం చిన్నారులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఆదివారం మండల కేంద్రమైన మాచవరంలోని లయోలా ప్రేమ నిలయంలో ఆశ్రయం పొందుతున్న సుమారు 50 మంది చిన్నారులకు తులసి సుధా తల్లిదండ్రులైన వడ్లమూడి శ్రీనివాసరావు, నారాయణమ్మ, తులసీ సుధ సోదరుడు వడ్లమూడి రంజిత్ కుమార్ చిన్నారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందని ప్రేమ నిలయం నిర్వాహకురాలు సిస్టర్ జయశీల తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి శ్రీనివాసరావు బంధువర్గం, లయోలా ప్రేమ నిలయం సిబ్బంది, పాత్రికేయులు షేక్ కరీముల్లా, మద్దు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వనాథ్ చెస్ అకాడమీ సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్‌షిప్ ముగింపు




కరపత్రం ప్రతినిది కరీంనగర్
విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు ముగిశాయి. ఈ టోర్నమెంట్ ముగింపు , బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి విశ్వనాథ్ ప్రసాద్ అకాడమీ డైరెక్టర్, కాకతీయ స్కూల్ ప్రిన్సిపాల్ జార్జ్ రెడ్డి, కరీంనగర్ జిల్లా అసోసియేషన్ రాజేంద్ర ప్రసాద్ , అకాడమీ కోచ్ శివయ్య ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు సర్టిఫికెట్లు అందజేశారు.వివిధ వయసుల విభాగాల్లో ప్రతిభ చాటిన తుది విజేతల వివరాలు.అండర్-09 విభాగం విజేతలుమొదటి స్థానం: సంగం ఆర్యన్ ,రెండో స్థానం: తాండ్ర చైతన్య ,,మూడో స్థానం: శ్రియాంశ్ చంద్ర అండర్-11 విభాగం విజేతలు మొదటి స్థానం: ముస్త్యాల వాసుదేవ్ ,రెండో స్థానం: అన్విత్ అగస్త్య చందా ,మూడో స్థానం: ఆరాధ్య. కె, అండర్-13 విభాగం విజేతలుమొదటి స్థానం: దాసరి విగ్నేష్ ,రెండో స్థానం: అమన్ రామ్ బాలసంకుల ,మూడో స్థానం: గద్దె శివాస్ ,అండర్-16 విభాగం విజేతలుమొదటి స్థానం: బొడ్డు ప్రీతమ్ ,రెండో స్థానం: అరిగెల జైదీప్ ,మూడో స్థానం: అకేనపల్లి విశ్రుత్రామ్ ,ఉత్తమ మహిళా క్రీడాకారిణులు మొదటి స్థానం: లక్ష్మి నందిని ,రెండో స్థానం: మరియం.

# శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ చైర్మన్



కరపత్రం ప్రతినిధి వేములవాడ
వేములవాడ మున్సిపల్ పరిధిలోని బ్రిడ్జి సమీపంలోని మహంకాళి చౌరస్తా వద్ద గల శ్రీ ఉజ్జయినీ మహంకాళి దేవాలయంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజు మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్ గౌడ్ అమ్మవారి మెమొంటోను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నారం ఉమా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుల విష్ణు ప్రసాద్, న్యాయవాది కందుల క్రాంతి కుమార్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

కరపత్రం తెలుగు దిన పత్రిక
సోమవారం ఆగస్ట్ 10, 2026

## నరసరావుపేట ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా అత్తులూరి సుబ్బారావు ఎన్నిక

- శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



**కరపత్రం ప్రతినిధి నరసరావుపేట, ఆగస్టు 9 :**
నరసరావుపేట పట్టణంలోని వాసవి కల్యాణ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అత్తులూరి సుబ్బారావును నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ మాట్లాడుతూ, నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో వ్యాపారుల సంక్షేమానికి, పట్టణ సమగ్ర అభివృద్ధికి ఛాంబర్ ఆఫ్ కామర్స్ పూర్తి స్థాయిలో తోడ్పాటునందించాలని ఆకాంక్షించారు. వ్యాపార రంగానికి ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో వ్యాపారులు పాల్గొన్నారు.

# నరసరావుపేటలో ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు

- వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం
- సూపర్ స్టార్ కృష్ణ కాంశ్య విగ్రహాన్ని ఏర్పాటు కు సన్నహాలు
- ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్





**కరపత్రం ప్రతినిధి నరసరావుపేట, ఆగస్ట్ 09 :**
పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్డులో గల (అమ్మ - నాన్నల ప్రేమాలయం) వృద్ధుల ఆశ్రమంలోని ఆవరణలో నరసరావుపేట ది.టౌన్ వైడ్ సూపర్ స్టార్ కృష్ణ-మహేష్ బాబు యువశక్తి పట్టణ అధ్యక్షుడు ఎండీ. ఫారూఖ్ బాబు ఆధ్వర్యంలో యూనివర్శల్ సూపర్ స్టార్ మహేష్ బాబు 51వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ బులియన్ మర్చంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కపలవాయి విజయకుమార్ పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి అక్కడి వృద్ధులకు, పిల్లలకు పంచి పెట్టారు. అనంతరం అభిమానులు ఏర్పాటు చేసిన (బిర్యానీ) అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ, తండ్రికి తగ్గ తనయుడిగా రాణించటమే కాక, సుమారు ఏడువేలకు పైగా గుండె ఆపరేషన్లు చేయించి ఆ పసి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, దేవుడు ఆయనకు ఆయురారొగ్యలతో పాటుగా, చల్లగా చూడాలని కొరుకున్నారు అని అన్నారు. ఈ సందర్భంగా మహేష్ బాబు కు 51వ జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. పట్టణ అధ్యక్షులు ఫారూఖ్ బాబు మాట్లాడుతూ, ఇటువంటి సేవా కార్యక్రమాలే కాకుండా నరసరావుపేట పట్టణంలో మాజీ మంత్రి కాసు కృష్ణారెడ్డి ఆశీస్సులతో, పొన్నపాటి ఈశ్వరరెడ్డి, కపలవాయి విజయకుమార్ సహకారంతో పట్టణంలో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలను కుంటున్నట్లు తెలియజేశారు.
అంతే కాక, మును ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు మా అభిమాన సంఘంశీ ద్వారా చేయడమే కాక, సంఘంలో మంచి గుర్తింపు పొందాలను కుంటునట్లు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో అభిమానులు బి.కొండాలరావు, లింగంగుంట్ల రాములు, కందుకూరి దిలీప్, షేక్.సుభాని, యన్నం. వీరారెడ్డి, ఫోటోగ్రాఫర్ చిన్ని కృష్ణ, షేక్.నబీ బాజీ, యన్.గోపికృష్ణ, యన్.జయ కృష్ణ, షేక్. సుభాని ఆర్ ఎం పి, ప్రిన్స్ బాషా, షేక్.మీరావలి, కుక్కల పౌలు, సాగర్, మన్నేపల్లి. శ్రీను, జి.వెంకీ బాబు, కె.రమేష్ బాబు మరియు వృద్ధాశ్రమ నిర్వహకులు ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం గీతన్నల చైతన్య యాత్రకు మద్దతు



-చైతన్య యాత్ర విజయవంతం చేస్తాం -అందోల్ గీతా సహకార సంఘం

**కరపత్రం ప్రతినిధి అందోలు**
తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న,అమరవీరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర ఈనెల 13న సంగారెడ్డి జిల్లా చేరుకుంటున్న సందర్భంగా. ఈ యొక్క చైతన్య రథానికి అందోలు గీతా సహకార సంఘం తరుపున స్వాగతం పలుకుతామని వారు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ యాత్రను విజయవంతం చేసేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు.
సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి సభ్యులు బస్సు యాత్ర నిర్వాహకులను కలిసి, ఆర్థిక సహాయం అందజేశారు. గీతా కార్మికుల న్యాయమైన హక్కుల కోసం, ఈ యాత్రను నిర్వహిస్తున్నందున మద్దతు తెలిపినట్లు వారు పేర్కొన్నారు.
అనంతరం కల్లు గీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు పల్లె యాదగౌడ్ లు మాట్లాడుతూ. చైతన్య యాత్రను అందోల్ నియోజకవర్గం గౌడ కుల బంధువులందరూ ఈ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అందోల్ గీతా సహకార సంఘం అధ్యక్షులు సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు అశోక్ గౌడ్, అందోల్ జోగిపేట మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రదీప్ గౌడ్, నాగరత్నం గౌడ్, హరికృష్ణ గౌడ్, గౌడ సంఘం సభ్యులు రామా గౌడ్, రాఘవేందర్ గౌడ్, నెహ్రూ గౌడ్, యాద గౌడ్, పెంటా గౌడ్, మధుసూదన్ గౌడ్ ,నరసింహా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో బీసీ హాస్టల్....

- నూతన ఇంటిగ్రేటెడ్ వసతి గృహాన్ని నిర్మించాలి



**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఆగస్టు 9**
మండల కేంద్రంలో ఐదు దశాబ్దాల క్రితం నిర్మించిన బీసీ బాలుర వసతిగృహం శిథిలావస్థకు చేరుకుందని, వెంటనే బాలుర హైస్కూల్ ఆవరణలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు.
ఆదివారం రోజున సిపిఎం జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ 56 మంది విద్యార్థులు వసతి గృహంలో ప్రతిక్షణం బిక్కుబిక్కుమంటూ, భయం భయంగా కాలం వెళ్లదీస్తున్నారని, హాస్టల్ భవనం మొత్తం స్లాబు, గోడలు పెచ్చులూడుతున్నాయన్నారు. స్లాబ్ పై నుండి వర్షం నీరు రూముల్లోకి వస్తున్నాయన్నారు.డోర్లు లేని రూములు ఉండడం నిజంగా సిగ్గుచేటు అన్నారు.
కిటికీలకు డోర్లు లేకపోవడం విద్యార్థులే వారి బట్టలను అడ్డుగా ఏర్పాటు చేసుకొని బస చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థులే హాస్టల్ లో ఉంటూ విద్యను అభ్యసిస్తున్నారని, వారికి కనీస సౌకర్యాలు కల్పించకుండా పాలక ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం శోచనీయమన్నారు. 56 మంది విద్యార్థులకు కేవలం రెండు బాత్రూంలే ఉండడం, మిగతా బాత్రూంలో అన్ని పనిచేయకపోవడం తో విద్యార్థులు ఆరు బయటనే స్నానాలు చేస్తున్నారన్నారు.వెంటనే యుద్ధ ప్రాతిపదికన మరో భవనంలోకి విద్యార్థులను తరలించాలని డిమాండ్ చేశారు. స్లాబ్ పెచ్చులూడి విద్యార్థులకు ఏమైనా ప్రమాదాలు జరిగితే అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇంత ప్రమాదకరంగా ఉన్న హాస్టల్ను జిల్లా అధికార యంత్రాంగం, స్థానిక ఎమ్మెల్యే ఎంత మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు.
ప్రమాదాలు జరిగిన తర్వాత సమీక్ష చేస్తారా అని ప్రశ్నించారు. పాలకవర్గ పార్టీలు రాజకీయాలు పక్కన పెట్టి విద్యార్థుల శ్రేయస్సు కోసం స్పందించాలన్నారుబాలుర హైస్కూల్ పక్కనే సువిశాలమైన ఖాళీ స్థలం ఉందని అందులోనే ఇంటిగ్రేటెడ్ నూతన హాస్టల్ నిర్మించి, విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు.
ఇప్పటికిప్పుడు ఖర్చులు అంచనా వేసి రిపేర్లు చేస్తే అవి త్వరగా మళ్లీ పాడైపోయే ప్రమాదం ఉంటుందన్నారు.
ఎంతోమంది విద్యార్థులు ఈ హాస్టల్లో చదువుకొని ప్రయోజకులు అయ్యారని గుర్తు చేశారు. చరిత్ర కలిగిన వసతి గృహాన్ని పాలకులు విస్మరించడం విడ్డూరమన్నారు.
ఈ సందర్శనలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల శంకర్, మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, కమిటీ సభ్యులు దండిగారి సతీష్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, రావుల ఓదెలు, శ్రీనివాస్, మహేష్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ మోదుగుల ను సన్మానించిన ముడేల



**కరపత్రం ప్రతినిధి పిడుగురాళ్ల, ఆగస్టు 09 :**
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దీవెనలతో మరియు గురజాల నియోజక వర్గం మాజీ శాసన సభ్యులు కాసు మహేష్ రెడ్డి ఆశీర్వాదములతో, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సాకారంతో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధి గా తాను నియమితులైనట్లు ముడేల వెంకటేశ్వర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ముడేల మాట్లాడుతూ, ఆదివారం మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి ను గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు దృశ్యాలువాతో సన్మానించడం జరిగిందని ముడేల తెలిపారు. ఈ కార్యక్రమంలో గురజాల మాజీ మునిసిపల్ చైర్మన్ పోలు వీరారెడ్డి, నడికుడి మాజీ సర్పంచ్ బుర్రి. విజయ్ కుమార్ రెడ్డి, పల్నాడు జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు భోగిరెడ్డి.అంకిరెడ్డి, శనిమీళ్ల హరి ప్రసాద్ రెడ్డి, నందిపాటి శ్రీనివాస రెడ్డి, బుర్రి వెంకట్ రెడ్డి, ఆ.ర్ రాజశేఖర్, వెన్నా. నర్సిరెడ్డి, వై.యస్.ఆర్ సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లీప్ సిటీస్ ఇండెక్స్‌లో కరీంనగర్‌కు 21వ స్థానం

## -- హర్షం వ్యక్తం చేసిన మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరపత్రం ప్రతినిధి కరీంనగర్**
న్యూఢిల్లీకి చెందిన లీప్ ఇన్‌సైట్స్ ఫౌండేషన్ విడుదల చేసిన లీప్ సిటీస్ ఇండెక్స్--2026 లో దేశవ్యాప్తంగా 233 నాన్-మెట్రో నగరాల్లో కరీంనగర్ నగరం 21వ స్థానంలో నిలవడం పట్ల నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేశారు.
ఈ ఇండెక్స్‌లో కరీంనగర్ నగరం 100కు 60.3 కాంపోజిట్ స్కోరు సాధించి, మహారాష్ట్రలోని ఇచల్‌కరంజి తర్వాత, ఆంధ్రప్రదేశ్‌లోని పాలకొల్లు కంటే ముందు స్థానాన్ని దక్కించుకుంది. ముఖ్యంగా లివింగ్ ఫౌండేషన్ విభాగంలో దేశంలోనే 6వ ర్యాంకుతో 77.4 స్కోరు సాధించడం గర్వకారణమని మేయర్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి రంగాల్లో నగరం సాధించిన పురోగతికి ఇది నిదర్శనమని తెలిపారు.
వాణిజ్యం-ఆతిథ్య రంగం, నిర్మాణ రంగాల్లో కూడా కరీంనగర్ మంచి స్కోర్లు నమోదు చేయడం నగర ఆర్థికాభివృద్ధికి సంకేతమని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో నైట్‌టైమ్ లైట్స్ వృద్ధి 11.9 శాతంగా నమోదవడం నగరంలో ఆర్థిక కార్యకలాపాలు విస్తరిస్తున్నాయని సూచిస్తోందన్నారు.
టాప్--50 జాబితాలో స్థానం పొందిన తెలంగాణ నగరాల్లో కరీంనగర్ ఒకటిగా నిలవడం ప్రతి కరీంనగర్ వాసికి గర్వకారణమని మేయర్ తెలిపారు. జనగణన, ఎన్ఎఫ్‌హెచ్ఎస్--5, ఆర్‌బీఐ డేటా, ఉపగ్రహ చిత్రాలు తదితర అంశాల ఆధారంగా 43 సూచికలతో ఈ ఇండెక్స్ రూపొందించబడిందని గుర్తు చేశారు.
ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో కరీంనగర్ నగరాన్ని మరింత అభివృద్ధి చేసి, భవిష్యత్తులో దేశంలోని అగ్రగామి నగరాల సరసన నిలబెట్టేందుకు మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు, అధికారులు, ప్రజల సహకారంతో సమిష్టిగా కృషి చేస్తామని తెలిపారు.కరీంనగర్ నగర అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, మునిసిపల్ సిబ్బంది, నగర ప్రజలందరికీ మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఇల్లంతకుంట పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ నిర్వహణ







**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట ఆగస్టు 9**
ఇల్లందకుంట మండల కేంద్రంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇల్లందకుంట యందు తేదీ: 08.08.2026 రోజున పాఠశాల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులచే తెలంగాణ సాంప్రదాయ సాంస్కృతిక పండగ అయినటువంటి బోనాలు పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగింది.
పాఠశాల ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ సంస్కృతి సాంప్రదాయం ఉట్టిపడేలాగా ప్రతి గ్రామశీలో బోనాల పండుగ చాలా ప్రాచుర్యం పొందిందని అలాగే పట్టణాలలో కూడా అందరూ చాలా ఘనంగా నిర్వహించుకుంటున్నారని ఇదేవిధంగా మా పాఠశాల అయినటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో విద్యార్థులచే మరియు ఉపాధ్యాయ బృందం చే బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. విద్యార్థులు బోనం ఏర్పాటుచేసి ఆ యొక్క బోనాన్ని నెత్తిన ఎత్తుకొని ఊరేగింపుగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు చక్కగా నిర్వహించడం జరిగినది. ఈనాటి విద్యార్థులకు తెలంగాణ సాంప్రదాయం తెలంగాణ సంస్కృతి ప్రాచీన పండుగలు వాటి ప్రాశస్త్యం తెలియజేయాలని ఇలాంటి పండుగల ద్వారా విద్యార్థులకు చక్కగా దోహదపడుతుందని తెలిపారు. అదేవిధంగా ఈ ఆషాడ మాసంలో విద్యార్థులందరూ గోరింటాకును వారి చేతులకు అలంకరించుకొని మెహందీ పండుగను కూడా చాలా సంతోష భరితమైన విధానంలో నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. జయప్రకాష్, యం. సమ్మిరెడ్డి, సిహెచ్. కౌసల్య, జి. అన్నపూర్ణ, కే. సత్యం, ఏ. సురేష్, సిహెచ్. రామకృష్ణ, కే. శంకర్, జె. రాధిక రాణి, ఎం. సుధాకర్, డి. ఉమాదేవి, ఎం. స్రవంతి, యు. లక్ష్మణ చారి, ఆర్ దేవేందర్, డి. పరమేశ్వర్, వనిత, విశ్వతేజ మరియు పాఠశాల విద్యార్థులు చురుకుగా పాల్గొనడం జరిగినది.